ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సాక్షి నెట్‌వర్క్ : క్రిస్మస్ సందర్భంగా ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళ వారం అర్ధరాత్రి నుంచే క్రైస్తవులు చర్చిలకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు బోధనలను క్రైస్తవ మత పెద్దలు వివరించారు. ఈ సందర్భంగా చర్చిలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేల్పూర్ మండల కేంద్రంలోని జీసస్ క్రైస్ట్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆర్మూర్‌లో రాష్ట్ర విత్తనభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేషన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియెజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి చర్చిల్లో ప్రసంగించారు.


నందిపేట జూడచర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు


జాన్కంపేట్ బాప్టిస్టు చర్చిలో..


రెంజల్ నీలాక్యాంపులో కేక్ కట్ చేస్తున్న ఎస్సై


వేల్పూర్‌లోని జీసస్ క్రైస్ట్ చర్చిలో..


బాల్కొండలో కార్మికులను సన్మానిస్తున్న పాస్టర్


మెండోరా మండలం దూదిగాంలో..


ఆర్మూర్ చర్చిలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి


ఆర్మూర్ చర్చిలో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి


పెర్కిట్‌లోని ఎల్ షద్దాయ్ చర్చిలో..


చౌటపల్లి జీసస్ లవ్స్ గాస్పెల్ చర్చిలో


బోధన్ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో


ఎడపల్లిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


మాక్లూర్ మండలం మాదాపూర్‌లో..


మాదాపూర్‌లో ప్రార్థనలు చేస్తున్న యువతులు



మామిడిపల్లి అగాపే వర్షిప్ సెంటర్‌లో..

క్లుప్తంగా

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



రెంజల్: మండలంలోని దూపల్లిలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను మాలమహానాడు నాయకులు, యువకులు దహనం చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మతో గ్రామంలో శవయాత్ర నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం ఎదుట దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు సాయిలు, అరుణ్, నవీన్, శ్రీకాంత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ



బోధన్‌టౌన్: పట్టణంలోని నర్సీ రోడ్డులో ఉన్న శ్రీబాలజీ మందిరం ప్రహరీ నిర్మాణానికి పట్టణ ప్రముఖులు బుధవారం భూమి పూజ చేశారు. ఆలయ ప్రహరీ నిర్మాణానికి పట్టణ ప్రముఖులు, వ్యాపార వేత్తలు చందాలు వేసి నిర్మాణ పనులు చేపట్టారు.

శౌచాలయ నిర్మాణానికి..



కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్‌లోని మహదేవస్వామి ఆలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో చేపట్టే శౌచాలయ నిర్మాణానికి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భూమిపూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం శౌచాలయ నిర్మాణం చేపడుతున్నట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడు రజనీకాంత్, కార్యదర్శి కుందారం శ్రావణ్, సభ్యులు రాజుల చిన్న బాబయ్య, రాదారపు నర్సయ్య, ధన్‌రాజ్, అంజి, ఆలయ అర్చకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చందూరులో ఎమ్మెల్యే పర్యటన

వర్ని: చందూరు మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి నూతనంగా మంజూరైన 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అధికారులు తగు ఏర్పాట్లు చేపట్టారు.

మను అధర్మ ప్రతుల దహనం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం దళిత, బహుజన, అభ్యుదయ సంఘాల ఆధ్వర్యంలో అసమానతలకు కారణమైన మను(అ)ధర్మ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ.. మను అధర్మాన్ని మంట కలుపుదాం.. సమ సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. రాజ్యాంగం అందించిన హక్కులు నేటికి పేద, బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు అందడం లేదన్నారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలనాన్నారు. కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు కొంతం మురళీధర్, మర్ల ప్రభాకర్, చిక్కు అన్న, అగ్గు క్రాంతి, చందు, కుశ్వంత్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ వచనాలయ ఆస్తులు కాపాడాలి

నిజామాబాద్‌సిటీ: జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయాన్ని కాంట్రాక్టర్ల బారి నుంచి రక్షించాలని, వచనాలయం విద్యార్థులకే అందుబాటులో ఉండాలని సభ్యుడు కోనేరు సాయికుమార్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని కోటగల్లీలోని ఎన్‌ఆర్ భవన్‌లో వామపక్ష నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాపూజీ వచనాలయ పాలకవర్గంలో అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న భక్తవత్సలం నాయుడు (ఢిల్లీ) గతంలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాడని ఆరోపించారు. ఆయనపై గతంలో కోర్టులో కేసులు కూడా వేశారన్నారు. ఆయన ప్రస్తుతం బాపూజీ వచనాలయం పాలకవర్గంలో చేరి సంస్థను భ్రష్టు పట్టిస్తున్నారన్నాని మండిపడ్డారు. వచనాలయ ఆదాయ, వ్యయాలు సైతం గోల్‌మాల్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా గెలిచిన వారిలో లిక్కర్ వ్యాపారి ఉండటం శోచనీయమన్నారు. వచనాలయంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, ముషబ్ పటేల్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



నందిపేట్: మండలంలోని షాపూర్‌లో బుధవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కేదారేశ్వర మహాశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్, మల్లారం పిట్ల కృష్ణ స్వామి మహరాజ్, మనోహరబాద్ శివానంద భారతిస్వామి, డొంకెశ్వర్ సదానంద భారతిస్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా యాగం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

ఆధ్యాత్మికం..

నేడు అయ్యప్ప మండల పూజ

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని రాకాసీపేట్‌లో ఉన్న ఏకచక్రపుర అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం మండల పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు బుధవారం తెలిపారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల పూజ మహోత్సవాన్ని అయ్యప్ప స్వాములు, భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

గుత్పలో అయ్యప్ప స్వామి ఆరట్టు

మాక్లూర్: మండలంలోని గుత్ప గ్రామంలో బుధవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ఆరట్టును వైభవంగా నిర్వహించారు. గ్రామంలో అయ్యప్ప నామస్మరణ చేస్తూ స్వాములు ర్యాలీ చేపట్టారు. ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వాములు, భక్తులకు భిక్ష నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో చేపడుతున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి స్థానిక దాత ఎస్‌జీ మార్ట్ యజమాని అడ్లగట్ట ప్రతాప్, అరుణ దంపతుల కూతురు సాహితి రూ. 1.09 లక్ష విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్రి, జడల మణికంఠ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వేల్పూర్: మండలంలోని పడగల్ సీఎస్ఐ మందిరంలో బుధవారం కరుణ ట్రస్టు క్యాలెండర్‌ను ప్రెస్బిటర్ ఇన్‌చార్జి రెవరెండ్ ప్రేమ్‌రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాథలకు, పేదవారికి తోడుగా అనే నినాదంతో ట్రస్టు ఏర్పాటు చేసి వారి ఆకలి తీరుస్తూ వస్త్రాలు అందిస్తున్న కరుణ ట్రస్టు సేవలు అభినందనీయమని అన్నారు. ట్రస్టు భవిష్యత్తులో మరిన్ని సేవలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మహేశ్‌కుమార్, పాస్టరేట్ కార్యదర్శి సందీప్, ట్రెజరర్ దయానంద్, ప్రాపర్టీ కార్యదర్శి వసంత్, సంఘస్తులు పాల్గొన్నారు.

నందిగామలో..

నవీపేట: తేజస్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను గజ్వేల్ సీఐ ముత్యంరెడ్డి బుధవారం మండలంలోని నందిగామలో ఆవిష్కరించారు. కరీంగనర్‌లో ఏర్పాటు చేసిన అకాడమీలో చదివిన 2 వేల మంది విద్యార్థులు డిఫెన్స్ రంగంలో సేవలందించడం గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సై కమలాకర్‌రావు, సీఐఎస్ఎఫ్ రిటైర్డ్ ఎస్సై నాగారావు, జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్, హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.


క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రేమ్‌రాజ్


నందిగామలో..

కొలిక్కి రాని పీహెచ్‌సీ స్థల సేకరణ

- ముప్కాల్‌లో స్థలం కొరత
- ఏడాదిన్నరగా మూలుగుతున్న నిధులు

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీ నిర్మాణానికి అధికారులు కొంత కాలంగా స్థల పరిశీలన చేస్తున్నా కొలిక్కి రావడం లేదు. నూతన మండలాల ఏర్పాటులో భాగంగా ముప్కాల్ మండలాన్ని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మండల కేంద్రానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం మంజూరు చేస్తూ ఏడాదిన్నర క్రితం గత ప్రభుత్వం రూ. 1.43 కోట్ల నిధులను మంజూరు చేసింది. కానీ స్థలం లేక పోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ముప్కాల్‌లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు లేవు. మండల కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ సైతం అద్దె భవనల్లో కొనసాగుతోంది. ప్రస్తుతం పీహెచ్‌సీకి కూడ స్థలం లేక ఇబ్బందిగా మారింది. కేజీబీవీ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి భూమిని విరాళంగా ఇవ్వడంతో పాఠశాల భవన నిర్మాణ పనులు సాగుతున్నాయి.

ప్రభుత్వ స్థలం కబ్జా..!

ముప్కాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయంటు ముప్కాల్ పరిరక్షణ సమితి సభ్యులు కొంత కాలంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నారు. మండల కేంద్రంలో కబ్జాకు గురైన భూములను వెలికి తీసి ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని వేడుకుంటున్నారు. కానీ ఇప్పటి వరకు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మూడు రోజుల క్రితం ఆర్డీవో రాజుగౌడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని పీహెచ్‌సీ భవన నిర్మాణం కోసం పరిశీలించారు. కానీ ఇంకా కొలిక్కి రాలేదు. ఉన్నతాధికారులు స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెలికి తీస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ పాలకులు, ఉన్నతాధికారులు మాత్రం ఆ దిశగా అడుగులు వేయడం లేదు. మండల కేంద్రంలో స్థలం లేకపోతే చుట్టుపక్కల ఏ గ్రామంలోనైనా స్థలం ఉంటే నిర్మాణ పనులు చేపట్టాలనే ఆలోచనలో సంబంధిత అధికారులు ఉన్నారు.


ముప్కాల్‌లో పీహెచ్‌సీకి స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో(ఫైల్)

స్థలం కొలిక్కి రాలేదు

ముప్కాల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీ భవన నిర్మాణం కోసం స్థలం పరిశీలన జరిగింది. కానీ ఇప్పటి వరకు కొలిక్కి రాలేదు. వెంటనే స్థలం నిర్ణయించి అప్పగించాలని గ్రామస్తులకు సూచించాం. మరో మూడు రోజుల్లో స్థలం చూయిస్తామని గ్రామస్తులు తెలిపారు.

– డాక్టర్ రాజేశ్, వైద్యాధికారి



నందిపేటలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు   నవీపేటలో..

ఘనంగా వాజ్‌పేయి జయంతి

భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత ప్రధానిగా గొప్ప సంస్కరణలు చేపట్టిన ఘనత వాజ్‌పేయి అని పలువురు కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్


చందూర్‌లో పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు


డొంకేశ్వర్‌లో..


బాల్కొండ మండల కేంద్రంలో..


ఆర్మూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..


ఆలూర్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


రుద్రూర్‌లో..


ఎడపల్లిలో..

బాధితులకు వరం 'సీఎంఆర్‌ఎఫ్'


బాల్కొండలో చెక్కులు అందజేస్తున్న నాయకులు


నందిపేటలో..

బాల్కొండ: ఆపదలో మెరుగైన వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడతుందని, బాధితులకు ఇది వరం లాంటిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బాల్కొండ మండల కేంద్రానికి చెందిన 15 మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జలాల్‌పూర్‌లో బాధితుటకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్: మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు ఐసుబ్, జమీల్, కాంతం చిన్నయ్య, ప్రభుదాస్, యడ్డిగారి నిఖిల్, మన్నె సాగర్, జూల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – బేబీజాన్(హిందీ)-11.00 2.30 6.00యుఐ(తెలుగు)-10.20 యుఐ(తెలుగు)-9.30

స్క్రీన్-2 – శ్రీకాకుళం పెర్లాక్ హోమ్స్ -11.00, 4.40, 7.25 10.10 యుఐ(తెలుగు)-1.45

స్క్రీన్-3– ముఫాసా(తెలుగు)-10.40, 1.30, 4.20, 7.10, 10.00

స్క్రీన్-4 పుష్ప-2(తెలుగు) -10.05 2.10 6.15 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 బచ్చల మల్లి (తెలుగు)-10.20 శ్రీకాకుళం పెర్లాక్ హోమ్స్-1.30 బేబీజాన్(హిందీ)-4.05 పుష్ప-2(తెలుగు)-7.00 యుఐ(తెలుగు)-10.35

స్క్రీన్-2 యుఐ(తెలుగు)-1.20 పుష్ప-2(తెలుగు)-4.00 బేబీజాన్(హిందీ)-7.35 శ్రీకాకుళం పెర్లాక్ హోమ్స్-10.20

స్క్రీన్-3 ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.35 పుష్ప-2(తెలుగు)-1.10,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 పుష్ప-2(తెలుగు)-11.15 6.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-3.20 బరోజ్-3డీ(తెలుగు)-10.15

స్క్రీన్-2 ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20,7.35 బరోజ్-3డీ -4.10 పుష్ప-2 (హిందీ)-10.20

స్క్రీన్-3 బేబీజాన్(హిందీ)-11.35,7.10, 10.40 పుష్ప-2(హిందీ)-3.05

స్క్రీన్ -4 శ్రీకాకుళం పెర్లాక్ హోమ్స్ -10.30 1.15 8.05 ,పుష్ప-2 -4.00 యుఐ(తెలుగు)-10.50

లలితామహల్ యుఐ(తెలుగు)-11.15 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15

దేవి బచ్చల మల్లి తెలుగు)

నటరాజ్ విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15,2.15 ముఫాసా(తెలుగు)- 6.15,9.15

విజయ్ పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,100	వెండి(కిలో)	92,500
22 క్యారెట్స్	72,982		

– నిజామాబాద్ బిజినెస్